## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను


Cell:9247819181, 8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | ఆదివారం 2 జూన్ 2024 | పేజీలు : 4 వేల : రూ.2

## కేసీఆర్ మూలాలపై దెబ్బకొట్టే ప్రయత్నాలు

- ఎలక్షన్ మూడ్ లోకి రావడంతోమార్క్‌ను చూపించలేకపోయిన రేవంత్ రెడ్డి..
- సరిగ్గా వంద రోజుల పాలన అవగానే పార్లమెంట్ఎన్నికల కోడ్ ..
- తెలంగాణ ఆవిర్భవ దశ వార్షికోత్సవాన్ని వైభవంగా జరిపించేందుకు సన్నాహాలు..



హైదరాబాద్ **మన వార్త** : అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టి..సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతూ తనదైన మార్పును చూపించిన సీఎం రేవంత్ ఇకపై తన మార్క్ ను చూపించబోతున్నారు. ఒక పక్క జాతీయ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ తెలంగాణ ప్రాంతీయ తత్వాన్ని, అస్తిత్వాన్నికాపాడేది కాంగ్రెస్ పార్టీయే అని బలంగా జనంలో నాటుకుపోయేలా చేయాలని చూస్తున్నారని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. సరిగ్గా వంద రోజుల పాలన అవగానే పార్లమెంట్ ఎన్నికల కోడ్ తో పథకాలన్నీ పెండింగ్ లో ఉండిపోవడం అన్ని పార్టీలు ఎలక్షన్ మూడ్ లోకి రావడంతో ఇప్పటిదాకా రేవంత్ రెడ్డి తన మార్క్ ను చూపించలేకపోయారు. ఇకపై తెలంగాణ ప్రాంతీయతను కూడా మిళితం చేసి తానేమిటో నిరూపించుకోవాలనుకుంటున్నారని రాజకీయ పండితులు అంటున్నారు. ఇందులో భాగంగానే కేసీఆర్ మూలాలపై దెబ్బకొట్టాలని చూస్తున్నారు. ఇప్పటిదాకా తెలంగాణ అంటే కేసీఆర్ అని చెప్పుకుంటూ తెలంగాణ తెచ్చింది తానేనంటూ తెలంగాణ జాతి పితగా, తెలంగాణకు తానే ఓ బ్రాండ్ అంబాసిడర్ గా అనుకుంటున్న కేసీఆర్ ను అటు పార్టీ పరంగా..ఇటు సెంటిమెంట్ పరంగా జనానికి దూరం చేయాలనే యోచనలో రేవంత్ ఉన్నారని రాజకీయ విమర్శకులు అంటున్నారు. జూన్ 2న జరగబోయే తెలంగాణ ఆవిర్భవ దశ వార్షికోత్సవాన్ని వైభవంగా జరిపించేందుకు సన్నాహాలు చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. త్వరలో జరగనున్న మంత్రి వర్గ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా రేవంత్ అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ విభజన అంశాలు అందుకు సంబంధించిన ఉద్యోగులు, ఆస్తులు, అప్పులు తదితర అంశాలపై నివేదికలివ్వాలని ఇప్పటికే అధికారులను సీఎం ఆదేవించారు. వాటికి పరిష్కార మార్గాలను కూడా సూచించాలని ఆదేశించారు. సున్నితమైన ఉద్యోగుల బదిలీ అంశం కూడా సయోధ్యతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జఠిలమైన కృష్ణా జలాల అంశాలపైనా చర్చించనున్నారు. ఇక జూన్ 2 తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం తర్వాత ఇప్పటిదాకా ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ ఆధీనంలో ఉన్న లేక్ వ్యూ గెస్ట్ హౌస్ వంటి భవనాలను స్వాధీనం చేసుకోవాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలోనూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భవ వేడుకలు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## ర్యాలీలకు అనుమతి లేదు..



– స్పష్టం చేసిన సీఈవో వికాస్ రాజ్

హైదరాబాద్ **మన వార్త** : ఈ నెల 4న ఉదయం 8 గంటలకు లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మొదలవుతుందని సీఈవో వికాస్ రాజ్ వెల్లడించారు. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు ఉంటుందని.. 8.30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు షురూ అవుతుందని ప్రకటించారు. హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల వద్ద నాలుగు అంచెల భద్రత ఉంటుందని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లేందుకు అనుమతి ఉండదని సీఈవో స్పష్టం చేశారు. అలాగే, కౌంటింగ్ ఏజెంట్లు, సిబ్బందికి సైతం సెల్‌ఫోన్స్ అనుమతి ఉండవని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోని ప్రతి మూలను కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఉంటుందని.. స్ట్రాంగ్ రూం నుంచి లెక్కింపు కేంద్రం వరకు బారికేడ్లు, పటిష్ఠ భద్రత ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.17 లక్షల పోస్టల్ బ్యాలెట్స్ వచ్చాయని చెప్పారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 276 టేబుల్స్‌ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో లెక్కింపు ఉంటుందని.. మరో మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యల్పంగా 13 రౌండ్ల లెక్కింపు వికాస్ రాజ్ తెలిపారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10వేలమంది సిబ్బంది పాల్గొంటారని.. సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు సిబ్బందిని ర్యాండమ్‌గా కేటాయిస్తామన్నారు. లెక్కింపు రోజు ఉదయం 5 గంటలకు మరోసారి ర్యాండమ్‌గా సిబ్బందిని కేటాయిస్తామని చెప్పారు. 2400పైగా మైక్రో అబ్జర్వర్లు కౌంటింగ్‌లో పాల్గొంటారని చెప్పారు. కౌంటింగ్ రోజున మద్యం దుకాణాలు బంద్ ఉంటాయని.. అలాగే ర్యాలీలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ర్యాలీలకు పోలీసులు అనుమతి ఇస్తే చేసుకోవచ్చునన్నారు.

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA

## ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణకు
## యూఎస్ కొత్త ప్రతిపాదన..



**మన వార్త** ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఉద్రిక్తపరిస్థితులను తగ్గించడానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కొత్త ప్రతిపాదనలు ప్రకటించారు. ఇందులో కాల్పుల విరమణ, హమాస్ చేతిలో ఉన్న బందీల విడుదల కూడా ఉన్నాయి.బైడెన్ ప్రతిపాదనలో మూడు దశలు ఉంటాయి. మొదటి దశ ఆరు వారాల పాటు కొనసాగుతుంది. దీనిలో భాగంగా గాజాలోని జనావాస ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాలు వెనక్కి వస్తాయి. అంతేగాక హమాస్ తమ వద్ద ఉన్న మహిళలు, వృద్ధ ఇజ్రాయెలీ బందీలను రిలీజ్ చేయాలి.అలాగే ఇజ్రాయెల్ సైతం తమ జైళ్లలో ఉన్న పాలస్తీనా బంధీలను కూడా విడుదల చేయాలి.పాలస్తీనా పౌరులు గాజా అంతటా వారి ఇళ్లు,పొరుగు ప్రాంతాలకు తిరిగి రావడానికి అనుమతిస్తారు.రెండో దశలో సైనికులతో సహా ఇజ్రాయెల్ బందీలందరినీ హమాస్ విడుదల చేయాలి. ఇజ్రాయెల్ దళాలు గాజాను పూర్తిగా ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఇది కూడా ఆరు వారాల పాటు కొనసాగుతుంది.ఇక మూడో దశలో భాగంగా చనిపోయిన బందీల మృతదేహాలు తిరిగి ఇవ్వాలి.అలాగే గాజా పునర్నిర్మాణానికి 3 నుంచి 5 సంవత్సరాల ప్రణాళిక ప్రారంభమవుతుంది. ఒప్పందం ప్రకారం హమాస్ మరోసారి నిబంధనలు పాటించడంలో విఫలమైతే ఇజ్రాయెల్ తమ సైనిక కార్యకలాపాలను తిరిగి ప్రారంభించొచ్చని బైడెన్ చెప్పారు.ఈ ప్రతిపాదనల ఆమోదానికి యునైటెడ్ స్టేట్స్, ఈజిప్ట్ ఖతార్‌లు మధ్యవర్తిత్వం వహిస్తాయని తెలిపారు. అమెరికా ప్రతిపాదనలకు ఇజ్రాయెల్ హమాస్‌లు అంగీకరించినట్టు పలు కథనాలు వెలువడుతున్నాయి. ఇజ్రాయెల్-హమాస్‌లు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్ **మన వార్త** : రాష్ట్రావతరణ వేడుకల సందర్భంగా ట్యాంక్‌బండ్, పరేడ్‌గ్రౌండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని సీపీ కె.శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి 12 గంటల వరకు, గన్‌పార్క్ వద్ద ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 10గంటల వరకు, పరేడ్‌గ్రౌండ్ పరిసరాల్లో ఆదివారం ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలుంటాయని తెలిపారు. అప్పర్ ట్యాంక్‌బండ్‌పై శనివారం ఉదయం 6 గంటల నుంచి జూన్ 2 రాత్రి 12 గంటల వరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలుంటాయి. నల్లగుట్ట జంక్షన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపునకు వచ్చేవాహనాలను రాణిగంజ్ వైపునకు మళ్లిస్తారు. రాణిగంజ్ నుంచి నెక్లెస్ రోటరీ వైపునకు వచ్చే వాహనాలను మినిస్టర్ రోడ్ వైపునకు మళ్లిస్తారు. వీవీ స్టాచ్యూ వైపు నుంచి నెక్లెస్ రోటరీ వైపునకు వచ్చే వాహనాలను నల్లగుట్ట వైపు నకు పంపుతారు. పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ వైపునుంచి వచ్చేవాహనాలను రవీంద్రభారతి వైపునకు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ వైపునుంచి వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా స్టీల్‌బ్రిడ్జి వైపున కు పంపుతారు. లిబర్టీ, బషీర్‌బాగ్ వైపునుచి వచ్చేవాహనాలను అంబేద్కర్ విగ్రహం నుంచి తెలుగుతల్లి ఫ్లైఓవర్ వైపునకు మళ్లిస్తారు. బండమైసమ్మ క్రాస్‌రోడ్ నుంచి వచ్చేవాహనాలను ఇందిరాపార్క్ వైపునకు పంపుతారు. కవాడిగూడ వైపునుంచి వచ్చేవాహనాలను బైబిల్ హౌస్, డీబీఆర్ మిల్స్ వైపునకు పంపుతారు. సైఫాబాద్ పాత పోలీస్‌స్టేషన్, రవీంద్రభారతి జంక్షన్ నుంచి వచ్చే వాహనాలను నాంపల్లి టి జంక్షన్ వైపు అనుమతించరు. నాంపల్లి టి జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలను ఏఆర్ పెట్రోల్ పంప్ మీదుగా బీజేఆర్ విగ్రహం వైపునకు పంపుతారు. రవీంద్రభారతి, ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్‌ల వద్ద భారీగా ట్రాఫిక్ ఉండే అవకాశముంది.

## బీజేపీ నేతలను ఎందుకు ఆహ్వానించలేదు



హైదరాబాద్ మన వార్త : జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది.. దీనికోసం ఇప్పటికే.. కసరత్తులు పూర్తిచేసింది. అంతేకాకుండా.. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వారికి, పలు ప్రధాన పార్టీలకు ఆహ్వానాలను సైతం పంపింది. మాజీ సీఎం కేసీఆర్ తోపాటు పలువురు ఉద్యమకారులను సన్మానించేందుకు ఆహ్వానాలను అందజేసింది. ఈ క్రమంలో కరీంనగర్ ఎంపీ, బీజేపీ నేత బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఏర్పాటులో బీజేపీ పాత్ర గురించి దేశమంతా తెలుసుని.. అలాంటప్పుడు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు బీజేపీ నేతలను సీఎం రేవంత్ ఎందుకు ఆహ్వానించలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. అధికార చిహ్నంలో చార్మినార్ ఉండొద్దనేది తమ విధానమని స్పష్టంచేశారు. ఇప్పుడు కూడా అదే మాటకు కట్టుబడి ఉన్నామన్నారు.కాంగ్రెస్ పెద్దలను కేసీఆర్ మచ్చిక చేసుకున్నారని బండి సంజయ్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. అందుకే దర్యాప్తులు ముందుకు కదలడం లేదని బండి సంజయ్ కామెంట్ చేశారు. తెలంగాణను కేసీఆర్ అప్పులకుప్ప చేశారని.. ఇప్పుడు అదే బాటలో కాంగ్రెస్ నడుస్తోందని బండి సంజయ్ ఆరోపించారు.

## జూన్ 4న సినిమా థియేటర్లలో ఎన్నికల ఫలితాలు..!



మహారాష్ట్ర**మన వార్త** : ఎన్నికల ఫలితాల వేళ అంతా టీవీలకు అతుక్కుపోతారు..! అదే సినిమా థియేటర్లలో ఎన్నికల ఫలితాలు చూస్తే %ా% ఈ కొత్త ప్లాన్‌ను మహారాష్ట్ర అమలుచేస్తోంది. దేశంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగింపు దశకు చేరింది. sంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్‌తోపాటు బిహార్, హిమాచల్‌ప్రదేశ్, జార?ండ్, ఒడిశా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 57 లోక్‌సభ స్థానాలకు నేడు పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపుపై అందరి దఅష్టి ఉంది. ఈ క్రమంలో జూన్ 1 న సాయంత్రం పలు న్యూస్ ఛానెళ్లు కూడా ఎగ్జిట్ పోల్స్ పేరుతో గణాంకాలను విడుదల చేయనున్నాయి. ఈ తతంగం ముగిసిన తర్వాత జూన్ 4న ఫలితాలు కోసం యావత్ దేశం టీవీలు, ఫోన్లకు అతుక్కుపోతుంది. అయితే మహారాష్ట్రలో జూన్ 4వ తేదీన సినిమా థియేటర్లలో ఎన్నికల ఫలితాలు సందడి చేయనున్నాయి. ముంబైలోపీవీఎం 5 కళ్యాణ్, సియాన్,నాగ్‌పూర్‌లోని మూవీమ్యాక్స్ ఎటర్నిటీ, కంజూర్‌మార్గ్‌లోని మూవీమ్యాక్స్, థానేలోని ఎటర్నిటీ మాల్, వండర్ మాల్, పుణెలోని మూవీమ్యాక్స్, మీరా రోడ్ ప్రాంతంలోని మూవీమాక్స్ చైన్ ఆఫ్ థియేటర్లు జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలను ప్రదర్శిస్తాయి. ఇందుకోసం ఇప్పటికే ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు కూడా జరిగిపోయాయి. ఉదయం 9 గంటల నుంచి ఆ థియేటర్‌లలోకి అనుమతిస్తారు. సుమారు 6గంటల పాటు థియేటర్‌లో ఎన్నికల ఫలితాలను ప్రదర్శిస్తారు. టికెట్ ధర రూ. 99 నుంచి రూ. 300 వరకు ఉంటుంది. బిగ్ స్క్రీన్‌పై ఎన్నికల ఫలితాలు చూడాలని ఆశించేవారి సంఖ్య కాస్త ఎక్కువగానే ఉంది. దీంతో చాలా థియేటర్‌లు హౌస్‌ఫుల్ అయిపోయాయి.

## ఇల్లంతకుంటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు...



ఇల్లంతకుంట,జూన్ 1( మన వార్త ప్రతినిధి దేవేందర్ )

కరీంనగర్ జిల్లాలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. దేవాలయ పురోహితులు ఉదయం నుండే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.హనుమాన్ మాలధారులతో ఎటు చూసినా కాషాయ వర్ణంగా మారిపోయింది. జై హనుమాన్ నినాదాలతో కొండగట్టు మార్మోగిపోతోంది. హనుమాన్ జయంతి వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో ఇల్లంతకుంటకు తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. హనుమాన్ దీక్ష స్వాములు ఆంజనేయ స్వామిని దర్శించుకొని దీక్ష విరమణ చేశారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసామని ఆలయ ఈవో సుధాకర్ తెలిపారు.

## జమ్మికుంటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..



జమ్మికుంట, జూన్1( మన వార్త ప్రతినిధి )

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవంలో భాగంగా వార్డు కౌన్సిలర్ సాయిని రమ ఆధ్వర్యంలో దేవాలయంలో ఆంజనేయ స్వామికి అభిషేకం, హనుమత్ మహాయాగం ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జయంతి ఉత్సవానికి వార్డు ప్రజలు,పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సాయిని రవి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ హనుమాన్ దారణ స్వాములకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాయిని రమ, కుమారస్వామి,రవి,పిట్టల రమేష్, ఆకుల రాజేందర్,బొల్లు శ్రీనివాస్, పసుపునుటి శంకర్, సతీష్ భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా బీసీ ఉద్యమ రాష్ట్ర నేత జన్మదిన వేడుకలు.




**-వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రేడ్ ల పంపిణి చేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు. .**

గంభీరావుపేట, జూన్ 1(మన వార్త ప్రతినిధి)

గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున బీసీ ఉద్యమ రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలను కేకు కట్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు, పర్శ హన్మాండ్లు జన్మదినం సందర్బంగా మా అనాధ వృద్ధాశ్రమం లోవృద్ధులకు పండ్లు,బ్రేడ్స్ పాకెట్స్ పంపిణిచేశారు,ఈ సందర్బంగా బీసీనాయకులు బట్టుప్రవీణ్,పెరిమెల్లిరమేష్,ఎలుకరాజు లుమాట్లాడుతూ ముందుగా పర్శ హన్మాండ్లు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, బీసీ మరియు అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం గత మూడు దశబ్దాలుగా ఉద్యమిస్తున్న నాయకుడు పర్శ హన్మాండ్లు అని అన్నారు, బడుగుల కోసం పర్శ హన్మాండ్లు అనేక త్యాగాలు చేశారని రెండు సార్లు జైలు జీవితం గడిపిన చరిత్ర కూడా ఆయనకే దక్కుతదని అన్నారు, మంచికి మారుపేరు అని ఆపదలో ఆదుకునే తత్వమున్న హన్మాండ్లన్న ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు, నాయకులు బట్టు ప్రవీణ్, నరేష్ చారి, ఎలుక రాజు, కడారి మహేష్, పెరిమెల్లి రమేష్, సురేష్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం నుంచి రాగాపురంకు పోయే రోడ్డుకు మోక్షం ఎప్పుడో...





భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 1 (మన వార్త ప్రతినిధి పాలుగున)

భద్రాద్రి కొత్తగూడెం సుజాతనగర మండలం గొల్లగూడెం గ్రామం నుంచి రాగాపురం పోయే రహదారి గత 40 సంవత్సరాల నుంచి చెట్లు పుట్టల తోటి దుర్భరంగా ఉంది. ఎలక్షన్ల ముందు ప్రచారంలో భాగంగా మేము తిరిగి అధికారంలోకి రాగానే ఈ రోడ్డుని వేస్తామని చెప్తున్నారు. ఎన్నికల అయిపోయిన తర్వాత దాన్ని పట్టించుకున్న నాయకుడు లేరని ప్రజలు వాపోతున్నారు. గొల్లగూడెంలో ఉన్న చెత్త చెదారం వ్యర్థాలు ఈ వాగులో వేయడంతో వాగు అంతా కలుషితం అవుతుంది. ఒకపక్క వాగులు ఇసుక లేక భూగర్భ జలాలు ఎండిపోతావుంటే మరోపక్క చెత్తాచెదారంతో వాగు కలుషితమైపోతుంది.రాగాపురం గొల్లగూడెం సుజాతనగర్ కలుపుకొని ఉన్న ఈ రహదారిని కొంత మంది భూముల విలువలు పెరగడంతో ఇదే అదునుగా చూసుకొని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విషయం అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవటం లేదు ఊర్లో ఉన్న వరద మురుగునీరు వచ్చి వాగులో కలుస్తున్నాయని, వరదొచ్చినప్పుడు మూడు కిలోమీటర్లు పోవాల్సిన పరిస్థితి ఈ దారి గుండా పోవాలంటే అంత బురద మయం కావడంతో రైతులు చాలా ఇబ్బందుల పడుతున్నారు మాకు ఈ రోడ్డు వేయించాలని అధికారులను నాయకులను గొల్లగూడెం ప్రజలు కోరుకుంటున్నారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్..



వేములవాడ, జూన్ 01 (మన వార్త ప్రతినిధి నందు రావు):

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ పరమేశ్వరుని చల్లని చూపు ప్రజలందరిపై ఉండి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ ,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పాత లక్ష్మి, కనికరపు రాకేష్, ధర్మపురి శ్రీనివాస్, సాయి తదితరులు ఉన్నారు.

## అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు..



వేములవాడ, జూన్ 01 (మన వార్త ప్రతినిధి నందు రావు):

హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం జోడు ఆంజనేయస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. జయంతి సందర్భంగా అర్చకులు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాధారణ భక్తులతోపాటు హనుమాన్ మాల ధారణ స్వాములతో అగ్రహారం ఆలయ ప్రాంగణం కాషాయమయంగా మారింది. మాల ధారణ స్వాములు అగ్రహారం ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం కొండగట్టు అంజన్న సన్నిధికి వెళ్లి మాల విరమణ చేస్తారు.

## పోలీస్ వేసవి ఉచిత శిక్షణ శిబిరంలో శిక్షణ ఇచ్చిన కోచ్ ల కు సన్మానం



వేములవాడ జూన్ 01 ( మన వార్తా ప్రతినిధి )

రాజన్న సిరిసిల్ల, పోలీస్ వారి ఆధ్వర్యంలో జిల్లా లో నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణ శిబిరం లో నెల రోజులు గా పిల్లల కు శిక్షణ ఇచ్చిన కోచ్ లకు, పి ఇ టీ లకు రాజన్న సిరిసిల్ల లో కొత్త చెరువు లో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ కోచ్ లను,పి ఇ టీ లను సన్మానించారు ఈ కార్యక్రమం లో భాగముగా వేములవాడ కు చెందిన కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కి చెందిన పి ఇ టీ చేకూర్తి నవీన్ ను సన్మానించడం జరిగింది

## సఫాయి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

**- ఈవోకు వినతి పత్రం సమర్పించిన పారిశుద్ధ కార్మికులు**



గంభీరావుపేట, జూన్ 1(మన వార్త ప్రతినిధి)

గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో గత నాలుగు నెలల నుండి పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించడం లేదని సమ్మె బాట పట్టారు శనివారం రోజున ఆ గ్రామపంచాయతీ ఈవో అశోక్ కుమారు కు పారిశుద్ధ కార్మికులు తమకు రావాల్సిన ఆరు నెలల జీతాలు ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు తమ కుటుంబాల పోషణ కష్టతరమైందని తినడానికి తిండి లేక ఉపవాసం ఉంటున్నామని అయినా గ్రామపంచాయతీ అధికారులు, మరియు ఎంపీడీవో కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్పందించి తమకు జీతాలు ఇవ్వాల్సిందిగా కోరారు,కానీ అధికారులు తమకు నోటీసులు ఇచ్చి విధుల్లో చేరకుంటే సస్పెండ్ చేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు పారిశుద్ధ కార్మికులు మాత్రం జీతాలు ఇచ్చిన వెంటనే తాము విధులలో చేరుతామని కరాకండిగా పంచాయతీ అధికారులకు తెలిపారు. వారికి గంభీరావుపేట ఒకటవ వార్డు ఎంపిటిసి కోటయ్య రాజేందర్ రెడ్డి పారిశుద్ధ కార్మికులకు సంఘీభావం తెలిపారు, గ్రామపంచాయతీలోకి ఈవో పిఆర్డి రాజశేఖర్ వచ్చి పారిశుద్ధ కార్మికులతో దూరసుగా ప్రవర్తించారని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బరిగేల బిక్షపతి,టేకుమల్ల రవి. ,ఎర్రోళ్ల సకులవ్వ ,ఎల్లం గారి లక్ష్మి ,రాగబోసు లక్ష్మి ,గాదం ఇందిరా ,ఇరిగి లక్ష్మి ,శనిగరపు నర్సయ్య ,బండ సత్యం ,నాలాపురం భూదయ్య ,ఇరిగి నవీన్ ,ఈరబోయిన రాజు ,టేకుమల్ల బాలనర్సు ( చిన్న ),ములుగురి ఎల్లవ్వ ,బండమీది శంకరవ్వ ,మద్దెల బూదవ్వ ,రాగపురం దురేష్ ,మోతె బాబాయ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఆర్యవైశ్య సంఘాల ఆత్మీయ సమ్మేళనం...

**-సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర మరువలేనిది**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**



వేములవాడ, జూన్ 01 (మన వార్త ప్రతినిధి ):

వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతలతో కలసీ పాల్గొన్నారు ప్రభుత్వ విప్ ను వాసవి నిత్యాన్న సత్ర సంఘం ఘనంగా సత్కరించారు ప్రభుత్వ విప్ మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం వారు మరో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు ఆనాడు స్వర్గీయ కోటగిరి వెంకటేశం, ఏగిని మురళి ఆర్యవైశ్య సంఘానికి అందించిన కృషిని మరవలేనిది అన్నారు. సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర మరువలేని వారు సమాజసేవలో ముందుంటురాన్నారు, ప్రభుత్వపరంగా ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని చెప్పారు ఆర్యవైశ్యులకు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్ ,ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితులున్నారు.

## వాముతో ఇన్ని ప్రయోజనాలా..



**మన వార్త** ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ ఉరుకులు పరుగులతో పనులు చక్కబెట్టుకుంటూ ముందుకుసాగుతారు. పని ధ్యాసలో పడి ఆరోగ్యం కాపాడుకోవడంలో అశ్రద్ధ చూపిస్తారు. ఏది పడితే అది తింటూ కడుపు నింపుకుంటున్నారు.ఈ క్రమంలో జీర్ణ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులు కొని తెచ్చుకుంటున్నారు. దీని వల్ల శరీరంలో శక్తి తగ్గిపోతోంది. పైగా వ్యాధినిరోధక శక్తి అనేదానిని అసలు మరిచిపోయారు ప్రజలు. ఏదైనా చిన్నపాటి అనారోగ్యం దరిచేరినా వైద్యులను సంప్రదిస్తున్నారు. ఇక మరీ ముఖ్యంగా చెప్పాలంటే కడుపు నొప్పి, తలనొప్పి, జలుబు లాంటి చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు కూడా డాక్టర్ల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. అయితే మన వంట ఇంట్లో ఉండే కొన్ని పదార్థాల ద్వారా మన ఆరోగ్యాన్ని ఇట్టే కాపాడుకోవచ్చు. ముఖ్యంగా మహిళలు నెలసరి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రుతుక్రమంలో మహిళలకు తరుచూ కడుపు నొప్పి వస్తూ ఉంటుంది. ఈ సమయంలో వాము మంచి ఆయుర్వేద మెడిసిన్ గా పనిచేస్తుంది. ఒక గ్లాసు నీళ్ల తీసుకుని అందులో ఒక అర స్పూన్ వాము వేసి బాగా మరగబెట్టి ఆ నీటిని మెల్లగా సేవిస్తే చాలు కడుపు నొప్పి తగ్గిపోతుంది. అంతే కాకుండా అనేక అనారోగ్య సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుంది. ముఖ్యంగా వేసవిలో వామును తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు అందడంతో పాటూ బరువు కూడా తగ్గుతారు. ఒంట్లోని చెడు కొవ్వును బయటకు పంపించడంలో సహాయకారిగా పని చేస్తుంది. అలాగే మలబద్ధకం సమస్యలను ఇట్టే వదిలిస్తుంది. పైగా అధికంగా తినడం వల్ల కడుపు ఉబ్బసంగా అనిపిస్తుంది. ఈ సమయంలో కూడా వామును నేరుగా చిటికెడు నోట్లో వేసుకుని నమలి ఆ రసాన్ని మింగడం వల్ల అజీర్తి తగ్గుతుంది. ఇలా కష్టం అనిపిస్తే గోరువెచ్చని నీటిలో వాము పొడి కలిపి సేవించవచ్చు. ఇలా ఎక్కడికో పరుగులు పెట్టకుండా వంటింటినే వైద్యశాలగా ఉపయోగించుకుని సహజంగా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెబుతున్నారు వైద్య నిపుణులు.

## నకిలీ విత్తనాలు అమ్మిన , రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు ...

**-నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు,**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..**



**వేములవాడ, జూన్ 01 (మన వార్త ప్రతినిధి నందు రావు):** నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం పోలీస్ వారికి అందించాలి నకిలీ విత్తనాల అక్రమ రవాణా నియంత్రించేందుకు పోలీస్ శాఖ , వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ నకిలీ విత్తనాల అక్రమ రవాణాలను, విక్రయాలను అడ్డుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీల చేస్తున్నామని,అందులో భాగంగా శనివారం రోజున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సిరిసిల్ల పట్టణంలోని పెద్ద బజార్ నందుగల విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎలాంటి విత్తనాలు అమ్ముతున్నారు,బిల్ రసీదులను, విత్తన సంచులను పరిశీలించి మొదలగు అంశాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవడానికి, పోలీస్ , వ్యవసాయఅధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందిన్నారు.గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, వారియొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందన్నారు.నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా మరియు అమ్మిన వ్యక్తుల పై పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు.రాబోవు నెల రోజులు రోజులు చాలా కీలకమని జిల్లాలో ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు పై ఉంటుందని,జిల్లాలో ఉన్న ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ పై నిఘా ఉంచి నకిలీ విత్తనాల విక్రయాలను, రవాణాను అరికట్టడం జరుగుతుందన్నారు.రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రాచరి, సి.ఐ రఘుపతి, సిబ్బంది ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సజ్జద్ అలీ..



**జమ్మికుంట, జూన్ 01( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ గా సజ్జు నియమించబడ్డారు.జమ్మికుంట పట్టణానికి చెందిన సజ్జద్ అలీ మొహమ్మద్ ను హుజురాబాద్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ శనివారం ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బి వి శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సజ్జద్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీకి నికార్సైన కార్యకర్తగా పనిచేస్తున్నానని నా పనిని గుర్తించి నాకు హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం చాలా సంతోష%శీ%గా ఉందన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు అందుతాయని, అధిష్టానం గుర్తిస్తుందని తెలిపారు. మరింత ఉత్సాహంతో పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్అధ్యక్షులు బి వి శ్రీనివాస్ కు, స్టేట్ ప్రెసిడెంట్ శివసేనా రెడ్డి కి మజీద్ ఖాన్ కు,ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు కు, హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడితల ప్రణవ్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

## మనసున్న మారాజు వెలిచాల రాజేందర్ రావు...



**-కాంగ్రెస్ పార్టీతోనే మరింత అభివృద్ధి సాధ్యం...**

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు..**

**ఇల్లంతకుంట, జూన్1( మన వార్త ప్రతినిధి దేవేందర్)** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో భాగంగా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు శ్రీరామనవమి రోజు వచ్చి శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శనం చేసుకొని మండలంలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి రెండు లక్షల విరాళం అందజేసినందుకుగాను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా జూన్ 4వ తారీఖున కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం అన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధిపై మరిన్ని నిధులతో దేవస్థానం కూడా అతి సుందరరం గా తీర్చి తీద్దుతామన్నారు. మరిన్ని నిధులుతీసుకు రావడానికి నా వంతు ప్రయత్నం కూడా చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునగాకుతో ఆ సమస్యలన్నీ పరార్...



**మన వార్త** మన జీవన విధానమే మనల్ని కాపాడుతుంది అని ఆయుర్వేదం చెబుతుంది. సమయానికి తినడం, సమయానికి పడుకోవడం, కాస్త వ్యాయామం మనల్ని అనారోగ్యానికి దూరంగా ఉంచుతాయి. ఇక మన ఇళ్ల పక్కన దొరికే.. రకరకాల ఆకులు.. చాలా రకాల రోగాలను తరిమి కొట్టేందుకు ఉపయోగపడతాయి. అందులో ముందుగా చెప్పుకోవాల్సింది మునగాకు గురించింది. మునగాకు బ్లడ్ ప్రెజర్‌ను అదుపులో ఉంచుంది. ఎముకలను బలవర్ధంగా మార్చుతుంది. తిన్న ఫుడ్ మంచిగా జీర్ణమయ్యేందుకు ఉపయోగపడుతుంది. ఇంకా మునగాకు వల్ల ఏం ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. మునగాకులో బీటాకెరొటిన్ బాగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం.ఈ ఆకుల నుంచి ఐరన్ దండిగా లభిస్తుంది. పప్పు, కూర, వేపుడు, పొడి ఇలా వివిధ రకాలుగా మునగాకును ఆహారంలో చేర్చుకుంటే ఎనీమియా సమస్యను తరిమికొట్టొచ్చు. పాలతో పోలిస్తే మూడొంతుల క్యాల్షియం మునగాకులో ఉంటుంది. 100 గ్రాముల మునగాకు నుంచి దాదాపు నాలుగు వందల మైక్రోగ్రాముల క్యాల్షియం శరీరానికి అందుతుంది. దీన్ని పొడిలా, కూరల్లో వేసుకుని తీసుకుంటే ఎముక సంబంధ సమస్యలు రావు. మునగాకులోని కొన్ని రసాయనాలు రక్తనాళాలు గట్టిగా మారకుండా పనిచేస్తాయి. వీటిలో ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించే గుణం ఉంటుంది. దీనిలోని పీచు తిన్న ఫుడ్ త్వరగా జీర్ణమయ్యేందుకు సాయపడుతుంది. అంతేకాదు కొలెస్ట్రాల్‌ను బయటకు పంపేస్తుంది. కాబట్టి ఊబకాయులు తమ డైట్‌లో దీన్ని చేర్చుకోవచ్చు. ఈ ఆకుల్లో విటమిన్-సి కూడా పుష్కలంగా ఉంటుంది. దీన్ని తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వీటిలోని పొటాషియం బీపీని తగ్గిస్తుంది. పీచు రక్తస్థాయులను క్రమబద్ధీకరిస్తుంది. షుగర్ పేషెంట్స్ ఎక్కువగా తీసుకుంటే మంచిది. మలబద్ధకంతో బాధపడేవారు ఈ ఆకులను తరచూ తీసుకుంటే సమస్యను ఎదుర్కొనవచ్చు. మునగలోని ఫైటోకెమికల్స్, పాలీఫినాల్స్ శరీరంలోని మలినాలను తరిమికొట్టి.. రక్తంలోని ఫ్రీరాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దెబ్బతిన్న కాలేయ కణాలను సరిచేయడానికి, ఆక్సీకరణ స్థాయిలను తగ్గించడానికి, ప్రోటీన్ స్థాయిలను మెరుగుపరచడానికి మునగ ఆకు మీకు చక్కగా ఉపయోగపడుతుంది.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..



**జమ్మికుంట,జూన్ 01( మన వార్త ప్రతినిధి):** హనుమాన్ జన్మదిన పర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలో హనుమాన్ మాల ధారణ స్వాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయమే స్వామీకి అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు.అభిషేకం చేసే సమయంలో రాముని భజన,రామ నామ స్మరణతో భక్తులు తన్మయత్వం పొందారు.జయంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.విరుముడి కట్టుకొని హనుమాన్ మాల ధారణ స్వాములు విరమణకు బయలుదేరారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి దాతగా గుజ్జ రాజశేఖర్ రావు-సునీత దంపతులు వ్యవహరించారు.ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ దుగ్గినాల రవీంద్ర,వైస్ చైర్మన్ తిరుపతి రావు,కోశాధికారి రాజు కమిటీ సభ్యులు ప్రభాకర్ రావు,రాజేశ్వర్ రావు,రవీందర్ రావు,మహేందర్,కిరణ్,సంపత్ రావు,రాజశేఖర్,వెంగళ్ రావు,రాజు,రంజిత్ కుమార్,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




**జమ్మికుంట, జూన్ 01( మన వార్త ప్రతినిధి):** పూర్వ విద్యార్థులు ఒక్కచోటికి చేరారు.జమ్మికుంట మండల%శీ% కొరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2000-2001 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు.ఈ గెట్ టు గెదర్ పార్టీకి హాజరైన పూర్వ విద్యార్థులు తమ బాల్యం స్మృతులు, చిన్న నాటి అనుభవాలను,చిలిపి చేష్టలు గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం జీవితాన్ని ఎలా కొనసాగిస్తారు అనే తీరును తెలుపుతూ తమ అనుభవాలను తమ సూచనలను తెలిపి గురువుల అనుభవాలను ప్రస్తుతం ఉన్నటువంటి జనరేషన్ అనుసరించి మీ పిల్లలను మంచి మార్గంలో పెంచాలి అనే సూచనలు తెలిపి తమ యొక్క అనుభూతులను పంచుకోన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి ఈ యొక్క పూర్వ గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పూర్వ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యయులు దేవేందర్ రెడ్డి , విటల్ రావు మహిపాల్ రెడ్డి సార్, సారయ్య , శ్రీనివాస్ అదే విధంగా కోరపల్లి హై స్కూల్ ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య పూర్వ విద్యార్థులు దొగ్గల భాస్కర్, యాదగిరి వీరస్వామి, నరేష్, పైడిపల్లి రమేష్, మధుకర్, మొండయ్య, నాగరాజు, సునీత, సుజాత, మమత, ప్రశాంత, నాగలక్ష్మి, త్రివేణి, రజిత, పూర్వ విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవం..



**జమ్మికుంట, జూన్ 01( మన వార్త ప్రతినిధి):** హనుమాన్ జయంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శని వారం రోజున హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు ఆలయ అర్చకులు శేషం వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జయంతి సందర్భంగాశ్రీ గణపతి , శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి మరియు శ్రీ భక్తాంజనేయ స్వామి లకు పంచామృత అభిషేకం , నాగవల్లి దళం (తమలపాకుల) పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.విశేష అలంకరణ అనంతరం ప్రధాన హారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రామమూర్తి దంపతులు స్వామి వార్లకు పట్టు వస్త్రాలను అందించారు. జయంతి ఉత్సవాలకు హాజరైన వందలాదిమంది భక్తులకు దాస్యపువెంకట్రామ నరసయ్య దంపతులు, గర్రెపల్లి లక్ష్మీనారాయణ దంపతులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ జూగురుసదానందం, కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ కొక్కుల శశిధర్, హనుమాన్ దీక్ష పరులు కూరపాటి సాయి కృష్ణ, జితేందర్, ఉపేందర్ , ప్రశాంత్ , సతీష్ చిరంజీవి,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కీళ్ల నొప్పులు ఎందుకు వస్తాయి..?




**మన వార్త** వయసు పెరిగే కొద్దీ కీళ్ల నొప్పులు కూడా పెరుగుతాయి. కానీ ఈ రోజుల్లో యువకులు కూడా కీళ్ల సమస్యలతో బాధపడుతున్నారు. వయసుకు ముందే ఎముకలు బలహీనపడతాయి.కీళ్లలోని కుషన్ కోతకు గురికావడం వల్ల నొప్పి తీవ్రమవుతుంది. ప్రాథమికంగా, కుషన్ కోత ఉమ్మడిలోని రెండు ఎముకల మధ్య ఘర్షణకు దారితీస్తుంది. దీనివల్ల నొప్పి తీవ్రమవుతుంది.కీళ్ల నొప్పులు పెరిగినప్పుడు పెయిన్ కిల్లర్స్ తీసుకుంటారు. కానీ నొప్పి మందులను అక్షరాలా తీసుకోకూడదు. ఇది మూత్రపిండాలు, కాలేయాన్ని దెబ్బతీస్తుంది. నొప్పి నివారణ మందులు తీసుకునే బదులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా కీళ్ల నొప్పులను తగ్గించుకోండి.ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ డి సముద్రపు చేపలలో కనిపిస్తాయి. ఈ పోషకాలు ఎముకల వాపును తగ్గించడంలో సహాయపడతాయి. అదనంగా విటమిన్ డి శరీరం కాల్షియంను గ్రహించి బలమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడుతుంది. బచ్చలికూర వంటి ఆకుకూరలు, విటమిన్ ఇ, విటమిన్ సి కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్లుగా పనిచేస్తాయి. వాపును తగ్గించడంతో పాటు, కూరగాయలు ఉమ్మడి వశ్యతను నిర్వహిస్తాయి.రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌తో బాధపడేవారు తమ ఆహారంలో గింజలను తప్పనిసరిగా చేర్చుకోవాలి. బాదం, వాల్‌నట్‌లు మరియు పిస్తాపప్పులు వంటి నట్స్‌లో ఫైబర్, విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి వాపును తగ్గించడంలో సహాయపడతాయి. మీ రోజువారీ ఆహారంలో అల్లం, వెల్లుల్లిని ఉంచడం ద్వారా మీరు నొప్పుల నుండి ఉపశమనం పొందుతారు. ఈ రెండు మూలికా పదార్థాలు రోగనిరోధక శక్తిని పెంచే గుణాలను కలిగి ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, శారీరక నొప్పిని తగ్గించడంలో ఇవి ఉపయోగపడతాయి. అన్ని రకాల పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే, బెర్రీలు కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి పండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వాపును తగ్గిస్తాయి.

# నెటిజన్‌కు జాన్వీ కౌంటర్



**మన వార్త** సెలబ్రిటీలకు ట్రోలింగ్ సర్వసాధారణమైన విషయమని చెప్పాలి. మరీ ముఖ్యంగా సోషల్ మీడియా విస్తృతి పెరిగిన తర్వాత ఈ ట్రోలింగ్ ఎక్కువైపోయింది. సోషల్ మీడియా వేదికగా సెలబ్రిటీలపై ట్రోలింగ్స్ ఎక్కువైపోయితున్నాయి.దీంతో కొన్ని సందర్భాల్లో తమపై జరుగుతోన్న ట్రోలింగ్‌పై నేరుగా హీరో, హీరోయిన్లే స్పందించే పరిస్థితి వచ్చింది. తాజాగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్‌కు ఇలాంటి ఓ అనుభూతి ఎదురైంది.తనను ట్రోల్ చేసిన ఓ నెటిజన్‌పై తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చింది అందాల తార. వివరాల్లోకి వెళితే.. జాన్వీ కపూర్ ఇటీవల 'మిస్టర్ అండర్ మిసెస్ మహి' తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. క్రికెట్ నేపథ్యంలో సాగే ఈ లో జాన్వీకి మంచి మార్కులే పడ్డాయి. ఈ కోసం జాన్వి ప్రత్యేకంగా శిక్షణ సైతం తీసుకున్నారు. అయితే ఇదే సమయంలో క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో తనకు గాయాలు అయినట్లు జాన్వీ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. అయితే దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ వ్యంగ్యంగా కామెంట్ చేశాడు. టెన్నిస్ బాల్‌తో క్రికెట్ ఆడితేనే ఇన్ని దెబ్బలు తగిలాయాల.? అంటూ ట్రోల్ చేస్తూ కామెంట్ చేశాడు. దీంతో దీన్ని సీరియస్‌గా తీసుకున్న జాన్వీ కపూర్.. 'ముందు క్రికెట్ బాల్‌తో ఆడితనే గాయాలయ్యాయి. అందుకే టెన్నిస్ బాల్‌తో ఆడాల్సి వచ్చింది. నా భుజాలకు ఉన్న బ్యాండేజీలను చూస్తే మీకు ఆ విషయం అర్థం అవుతుంది. అంటూ ఓ వీడియోను షేర్ చేసింది. దెబ్బలు తగితిన తర్వాత ఆడిన వీడయోనే ఇదంటూ.. ట్రోల్ చేసే ముందు ఓసారి వీడియో మొత్తం చూడండి, అప్పుడు మీరు వేసే జోక్‌లకు నేను కూడా నవ్వుతాను' కౌంటర్ ఇచ్చింది.

# అద్భుతమైన పెళ్ళి పాట..



**మన వార్త** అద్భుతమైన పెళ్ళి పాట..శర్వానంద్ నటించిన చిత్రం 'మనమే'. ఈ సినిమాలోని మొదటి రెండు పాటలు ఇప్పటికే చార్ట్ బస్టర్స్ అయ్యాయి. తాజాగా మూడవ సింగిల్ 'టప్పా టప్పా' పాటని మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటను ఈ సంవత్సరం పెళ్లి పాటగా ప్రమోట్ చేస్తున్నారు. ఈ అందమైన పాటను విని, కలర్ విజువల్స్ చూసిన తర్వాత అందరూ దీనిని అంగీకరిస్తున్నారు. హేషామ్ అబ్దుల్ వహాబ్ అందరూ ఎంజారు చేసే పర్ఫెక్ట్ వెడ్డింగ్ సాంగ్‌ని అందించారు. రామ్ మిరియాల, హేషామ్ తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేయగా, కాసర్ల శ్యామ్ సాహిత్యం గుర్తుండిపోతుంది. శర్వానంద్‌తోపాటు ఈ పాటలో కృతి శెట్టి, కిడ్ విక్రమ్ ఆదిత్య కూడా కనిపిస్తారు. శివ కందుకూరి, అయేషా ఖాన్ పెళ్లి జంటగా కనిపించి అలరించారు అని చిత్ర బృందం తెలిపింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తుండగా, కృతి ప్రసాద్, ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఈ సినిమా ఈనెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ట్రెండ్‌ని క్రియేట్ చేసే వెపన్



**మన వార్త** ట్రెండ్‌ని క్రియేట్ చేసే వెపన్‌మిలియన్ స్టూడియో బ్యానర్ మీద ఎం ఎస్ మన్జూర్ సమర్పణలో గుహన్ సెన్నియప్పన్ తెరకెక్కించిన చిత్రం 'వెపన్'. ఈ చిత్రంలో సత్యరాజ్, వసంత్ రవి, తాన్యా హోప్ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ మూవీ ఈనెల 7న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు.సత్య రాజ్ మాట్లాడుతూ, 'పెన్, మైక్, మీడియా అనేది రియల్ వెపన్. ఓటు అనేది మరో గొప్ప వెపన్. ఇదొక కొత్త ట్రెండ్ కాబోతోంది. గుహన్ మంచి కథను రాసుకున్నారు' అని చెప్పారు. 'ఫాంటసీ యాక్షన్, సూపర్ హీరో ఎలిమెంట్స్ అంటూ ఇలా ఇంట్రెస్టింగ్‌గా గుహన్ ఈ కథను కామిక్ స్టైల్లో ఈ మూవీని రాసుకున్నారు. అది చాలా గొప్పగా వచ్చింది. ఈ మూవీలో ఎంతో సీజీ వర్క్ ఉంది. కట్టప్ప పాత్ర తరువాత సత్య రాజ్ మళ్లీ అలాంటి ఓ యాక్షన్ క్యారెక్టర్‌లో కనిపించ బోతోన్నారు. సూపర్ మ్యాన్, బ్యాట్ మ్యాన్‌లా మా సినిమా ఒక సూపర్ హీరో మూవీగా నిలిచిపోతుంది' అని వసంత్ రవి అన్నారు. తాన్యా హోప్ మాట్లాడుతూ, 'ఈ సినిమాలోని నా పాత్ర గురించి ఎక్కువగా చెప్పలేను. ఇదొక యూనిక్ మూవీ' అని తెలిపారు. గుహన్ సెన్నియప్పన్ మాట్లాడుతూ, 'ఇదొక సైఫై థ్రిల్లర్, యాక్షన్ మూవీ. సత్యరాజ్ అద్భుతమైన పాత్రను పోషించారు. ఈ చిత్రాన్ని రెండో వరల్డ్ వార్‌ను బేస్ చేసుకుని రాసుకున్నాను. ఈ సినిమా కోసం కొన్ని చోట్ల ఏఐ టూల్స్ వాడాం' అని తెలిపారు.

# దేనికైనా రెడీ అంటున్న కామాక్షి భాస్కర్ల



**మన వార్త** సరైన క్యారెక్టర్ దొరికితే చాలు తమ నటనతో ప్రేక్షకుల కట్టిపడేస్తున్నారు. అలాంటి వారిలో కామాక్షి భాస్కర్ల ఒకరు. చేస్తుంది చిన్న పాత్రలే అయినా తన నటనతో కట్టిపడేస్తుంది ఈ చిన్నది.లో తన నటనతో ఆకట్టుకుంది ఈ చిన్నది. విరూపాక్ష అలాగే మా ఉరి పొలిమేర లో తన నటనతో కట్టిపడేసింది. పొలిమేర 2లోనూ తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది కామాక్షి భాస్కర్ల. ఆతర్వాత ఈ అమ్మడు కొన్ని ల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ ల్లోనూ నటించింది. అలాగే సైతాన్ అనే బోల్డ్ వెబ్ సిరీస్ లో నటించి అందరికి ఆకట్టుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో కామాక్షి భాస్కర్ల మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. కామాక్షి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న కామాక్షి ఎలాంటి పాత్రలు చేయడానికైనా రెడీ అంటుంది. నటనకు ప్రాధాన్యత ఉన్న ఏ పాత్ర అయినా తాను నటిస్తానని అంటుంది కామాక్షి. అమాయకు పాత్ర అయినా.. బోల్డ్ పాత్ర అయినా తాను సిద్ధంగానే ఉన్నాను అంటుంది కామాక్షి. అలాగే కామాక్షి మాట్లాడుతూ .. నటిగా నా పాత్రను పండించడం నా కర్తవ్యం. నటనకు ప్రాధాన్యత ఉన్న ఏ పాత్ర అయినా నేను చేయండనికి రెడీ. కథ డిమాండ్ చేస్తే.. సన్నివేశం డిమాండ్ చేస్తే న్యూడ్ గాను నటిస్తాను అంటుంది కామాక్షి. ఎందుకంటే నేను ఈ రోజు ఉండి.. రేపు పోయే అందం గురించి ఇమేజ్ గురించి నేను పట్టించుకోనూ అని తెలిపింది కామాక్షి.

# సినిమా చూడకుండానే రివ్యూ ఇచ్చారు






**మన వార్త** ప్రేక్షకుల ముందుకు శుక్రవారం వచ్చిన తన చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'ని చూడకుండానే కొందరు రివ్యూలు ఇచ్చారని నటుడు విష్వక్ సేన్ పేర్కొన్నారు.సినిమాకి ప్రధాన బలంగా నిలిచిన వాటిలో ఒకటైన సంగీతం బాగాలేదని సదరు రివ్యూల్లో ఉందని తెలిపారు. వారు మూవీ చూడలేదని అక్కడే అర్థమైందన్నారు. సినిమాని చూసి అందులోని వీక్ పాయింట్‌ని సమీక్షించడంలో తప్పులేదన్నారు. చిత్రం విడుదలైన సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో దర్శకుడు కృష్ణచైతన్యతో కలిసి విష్వక్ పాల్గొన్నారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పారు. మూవీ రిలీజైన వారానికి రివ్యూలు ఇస్తే ఎలా ఉ ంటుందన్న దానిపై టాలీవుడ్‌లో ఇటీవల చర్చ జరిగిన సంగతి తెలిసిందే. దాన్ని గుర్తుచేస్తూ ఓ విలేకరి ప్రశ్నించగా విష్వక్ స్పందించారు. వారం సంగతేమోగానీ సినిమా చూడకుండా ఉదయం 6 గంటలకే రివ్యూలు రాశారని అన్నారు. టికెట్ కొన్న వారికే 'బుక్ మై షో'లో రేటింగ్ ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పాత్రల విషయంలో తన ఎంపిక గురించి మాట్లాడుతూ.. "ఒకేలాంటి పాత్రల్లో నటించాలంటే నాకే బోర్ కొడుతుంది. సవాలు విసిరే క్యారెక్టర్లనే ఎంపిక చేసుకుంటుంటా" అని తెలిపారు. "సెకండాఫ్ గురించి మహిళలు ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు. చాలా ఎమోషనల్‌గా ఉందని చెబుతున్నారు. అబ్బాయిలకు యాక్షన్ సన్నివేశాలు నచ్చాయి. సినిమా చాలా బాగుందంటూ హీరో బాలకృష్ణ ఇచ్చిన ప్రశంస మర్చిపోలేను. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'కి సీక్వెల్ తప్పక ఉంటుంది. 'పవర్ పేట' గురించీ త్వరలోనే అప్‌డేట్ ఇస్తా" అని కృష్ణ చైతన్య పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రత్యేక ప్రదర్శన ద్వారా సినిమాని చూసిన బాలకృష్ణ టీమ్‌ని అభినందించారు..

# బాక్సర్ నిషాంత్‌కు ఒలింపిక్ బెర్త్



భారత యువ బాక్సర్ నిషాంత్ దేవ్ పారిస్ ఒలింపిక్స్ బెర్తు సాధించాడు. శుక్రవారం జరిగిన ప్రపంచ బాక్సింగ్ క్వాలిఫయర్స్‌లో నిషాంత్ తన పంచ్ పవర్ చూపించాడు. టోర్నీ ఆసాంతం ఇరగదీసిన నిషాంత్ క్వార్టర్ ఫైనల్లో మెుల్డోవా బాక్సర్ వెసిలే సెబటరీకి ముచ్చెమటలు పట్టించాడు. పవర్‌ఫుల్ పంచ్‌లతో నిశాంత్ 5–0 పాయింట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లాడు. తద్వారా ఒలింపిక్స్ బెర్తు ఖాయం చేసుకున్నాడు. పారిస్ బెర్తు దక్కించుకున్న భారత నాలుగో బాక్సర్‌గా నిషాంత్. నిఖత్ జరీన్(50 కిలోలు), లౌల్లీనా బోర్గొహెన్(75 కిలోలు), ప్రీతి పవార్(54 కిలోలు) మహిళల విభాగంలో పారిస్ బెర్త్ దక్కించుకోగా.. ఏకైక పురుషల బాక్సర్ నిషాంత్ దేవ్ మాత్రమే. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకంతో మెరిసిన నిశాంత్.. ఒలింపిక్స్‌లోనూ పతకం గెలవాలనే పట్టుదలతో ఉన్నాడు. జూలై ఒకటి నుంచి పారిస్ వేదికగా ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభం కానున్నాయి.

# ఇంగ్లండ్‌కు బిగ్ షాక్..

ఇంగ్లండ్, దర్హామ్ ఫాస్ట్ బౌలర్ బ్రైడన్ కార్స్ బెట్టింగ్‌ల కారణంగా క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి 3 నెలల పాటు నిషేధానికి గురయ్యాడు. 2017 నుంచి 2019 వరకు 303 బెట్టింగ్‌లకు పాల్పడినట్లు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు నిర్ధారించింది. ఆ తరువాత, బోర్డు అవినీతి నిరోధక సంస్థ, విచారణ చేసింది. నేరం రుజువుకావడంంతో అతనికి 16 నెలల శిక్ష విధించింది. అందులో అతను 13 నెలల పాటు సస్పెండ్ అయ్యాడు. ఇప్పుడు అతను ఆగస్టు 28 (మే 28 నుంచి 28 ఆగస్టు 2024) వరకు ఎలాంటి క్రికెట్ ఆడలేడు. కార్స్ విచారణకు సహకరించాడు. అతనిపై వచ్చిన అన్ని ఆరోపణలను అంగీకరించాడు. అయితే, కర్స్ తాను ఆడని మ్యాచ్‌లపై మాత్రమే పందెం కాసేవాడని కూడా తేలింది. బ్రైడన్ కార్సే 2021లో పాకిస్థాన్‌పై అరంగేట్రం చేశాడు.2023 వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ జట్టులో కార్స్‌ను కూడా చేర్చారు. జేమ్స్ ఆండర్సన్ రిటైర్మెంట్ తర్వాత, అతను వెస్టిండీస్ పర్యటనలో తన అరంగేట్రం కూడా చేయబోతున్నాడు ఇప్పుడు మే 28 నుంచి ఆగస్టు 28 వరకు నిషేధం కారణంగా, అతను దానిని కోల్పోయాడు. కర్స్ తన తప్పులకు పూర్తి బాధ్యత వహిస్తున్నాడు. తాను చాలా సంవత్సరాల క్రితం ఈ పని చేసినప్పటికీ, బోర్డు ముందు దానిని క్షమించదలుచుకోలేదని అన్నాడు. ఈసీబీ, దర్హామ్ క్రికెట్, పీసీఏ మద్దతు కోసం కృతజ్ఞతలు తెలిపాడు. నిషేధ సమయంలో తిరిగి రావడానికి కృషి చేస్తానని కర్స్ అన్నారు. ఇంగ్లండ్‌తో సెంట్రల్ కాంట్రాక్ట్‌పై సంతకం చేసిన కార్సే, 2017,2019 మధ్య వివిధ క్రికెట్ మ్యాచ్‌లపై 303 బెట్టింగ్‌లు వేసిన ఆరోపణలపై నేరాన్ని అంగీకరించాడు. అయితే, అతను తన జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మ్యాచ్‌లపై బెట్టింగ్‌కు అంగీకరించలేదు.

# టీ 20–2024 వరల్డ్ కప్ వామప్ మ్యాచ్లో భారత్ ఘన విజయం...




**మన వార్త** :టి20 వరల్డ్ కప్ వామప్ మ్యాచ్లో భాగంగా శనివారం బంగ్లాదేశ్ తో తలపడిన భారత్. మొదట బ్యాటింగ్ చేసిన రోహిత్ సేన ఆరంభం నుండి దూకుడు ప్రదర్శించారు. మొదటి నుంచి ఫేవరెట్ గా టి20 లో ఇండియా నిలుస్తుందని అథరు ఊహించారంటే ప్రాక్టీస్ మ్యాచ్లో ఘనవిజయం సాధించింది. మొదటి బ్యాటింగ్ చేసిన ఇండియా జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్కు దిగిన బంగ్లాదేశ్ జట్టు తొమ్మిది వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. రిషబ్ పంత్ 32 బాంతుల్లో 53 పరుగులు చేశాడు.ముఖ్యంగా ఇటు బ్యాటింగ్ తోను అటు బౌలింగ్ తోను హార్థిక్ పాండ్యా 23 బంతుల్లో 40 పరుగులు చేసి ఒక వికెట్ తీసి ప్రతిభ చూపాడు. అతనిపై వస్తున్న విమర్శలకు అడ్డుకట్ట వేశారు. అనంతరం బ్యాటింగ్కు దిగిన బంగ్లాదేశ్ ఏ దశలోను రాణించలేకపోయింది.